# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.



ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**












## -నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన ఇళ్లు
## - అయోమయంలో లబ్ధిదారులు




**నిజామాబాద్ రూరల్: మార్చి, 15 (ప్రజా జ్యోతి)**
సొంత ఇంటి కల నెరవేరుతుందనే ఆశతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన లబ్ధిదారులు ఇప్పుడు అయోమయంలో పడిపోయారు. సిరికొండ మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన చిన్న వాల్గోట్ గ్రామంలో ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతుండటంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి చిన్న వాల్గోట్ గ్రామానికి మొత్తం 148 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. ఈ ఇండ్ల నిర్మాణం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు కేవలం 43 ఇళ్లు మాత్రమే వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కొన్ని ఇళ్లు గోడల దశలో ఉండగా, మరికొన్ని స్లాబ్ దశలో ఉన్నాయి. ఇంకొన్ని ఇళ్లలో ప్లాస్టరింగ్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తిగా పూర్తి కాలేదని లబ్ధిదారులు చెబుతున్నారు.




## మటన్‌తో పోటీ పడుతున్న చికెన్

**నిజామాబాద్ రూరల్: మార్చి, 15 (ప్రజా జ్యోతి)**
వేసవికాలం ప్రారంభంతో పాటు పెళ్లిళ్ల సీజన్ రావడంతో కోడి కూర ధరలు అమాంతం పెరిగాయి. ఆదివారం మార్కెట్‌లో కిలో చికెన్ ధర రూ.300కు చేరుకోవడంతో మాంసాహార ప్రియులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రూ.200 నుంచి రూ.240 మధ్య లభించే చికెన్ ధర ఒక్కసారిగా పెరగడం వినియోగదారులపై భారంగా మారింది. పెళ్లిళ్లు, శుభకార్యాలు అధికంగా ఉండటం, అలాగే ఆదివారం రోజున మాంసాహారం తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో





## 22 నుంచి యాసంగి
# రైతు భరోసా

**కామారెడ్డి, మార్చి 15 :**
రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా'పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు. అదే రోజున రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారు.

**మూడు విడతలు.. రూ.9,000కోట్లు**

రైతు భరోసా నిధుల బదిలీని ప్రభుత్వం మూడు విడతలుగా చేయనుంది. తొలి విడతగా ఈ నెల 22 నుంచి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకిరూ.3,590 కోట్ల నగదు బదిలీ చేయనున్నారు. మొదటి రోజు ఒక ఎకరం భూ విస్తీర్ణం ఉన్న రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేస్తారు. అనంతరం మూడు వారాల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోటు



# ఇందిరమ్మ ఇండ్లకు మోక్షం ఎప్పుడో..?





ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడానికి ప్రధాన కారణం ఆర్థిక ఇబ్బందులేనని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న నిధులతో పాటు అదనంగా ఖర్చు చేయాల్సి రావడం వల్ల చాలా మంది పనులు నిలిపివేయాల్సి వచ్చిందని అంటున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమైన తరువాత ఇటుకలు, ఇనుము ధరలు ఒక్కసారిగా పెరగడం వల్ల నిర్మాణ వ్యయం పెరిగిందని వారు వాపోతున్నారు.

ఇదిలా ఉండగా మండలంలోని ఇతర గ్రామాల్లో రెండు నుంచి నాలుగు ఇండ్లు పూర్తిగా నిర్మాణం పూర్తయినట్లు సమాచారం. అయితే ఆ ఇళ్లను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఎప్పుడు వస్తారో తెలియక లబ్ధిదారులు అయోమయంలో ఉన్నారు. ఇళ్లు పూర్తయి సాంప్రదాయ ప్రకారం బలి, పుణ్య దానం చేసి ఇండ్లలోకి వెళ్లలేక పోయారు. అధికారికంగా ప్రారంభించకపోవడంతో కొత్త ఇళ్లలోకి వెళ్లలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పూర్తయిన ఇళ్లను వెంటనే ప్రారంభించి తమకు గృహ ప్రవేశం చేసే అవకాశం కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

సొంతింటి కలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందోనని గ్రామస్థులు ఎదురు చూస్తున్నారు.

# భలే మజా..! ఐస్ ఆపిల్స్ ఈ తాటి ముంజలు

**-- వేసవి తాపానికి ఉపశమనం**

**-- ఆరోగ్య ప్రయోజనాలు చాలా మేలు**





రామారెడ్డి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)

తాటి ముంజలు వేసవిలో దొరికే అత్యంత ఆరోగ్యకరమైన, చలువ చేసే తాటి ముంజలు ఇవి నీటి శాతం, విటమిన్లు (ఎ,బి, సి), మరియు ఖనిజాలు కాల్షియం, పొటాషియం, జింక్ సమృద్ధిగా కలిగి ఉంటాయి, ఇవి శరీరానికి చల్లదనాన్ని, శక్తిని అందిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం, డీహైడ్రేషన్‌ను తగ్గించడం ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగించడంలో ఇవి సహాయపడతాయి.

తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్ల తెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటి ముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం తాటికల్లు తెలియనివారుండరు, వైద్యులు సైతం తాటి కల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అంతేకాదు కరోనా కాలంలో తాటికల్లు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇదో రకాల క్యాన్సర్ వ్యాధులకు కూడా ప్రయోజనం ఉందని వైద్యులు తెలిపారు.దాంతో తాటికల్లుకు ప్రస్తుతం గిరాకీ మరింతగా పెరిగింది. తాటికల్లులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పటికే పలు పరిశోధనల్లో కూడా తేలిపోయింది. అయితే, తాటికల్లు మాత్రమే కాదు ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం తాటి ముంజలలో వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. ఈ పండులో క్యాలరీ కంటెంట్ చాలా తక్కువ. తాటి ముంజలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు, ఎందుకంటే అందులో ఎక్కువ నీరు ఉంటుంది.పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.పొట్టను చల్లబరచడంలో చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా ఎసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుంది. తాటిముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. తాటి ముంజలు తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది. తాటి ముంజలు కామారెడ్డి చుట్టుపక్కల జిల్లాల నుండి తీసుకొచ్చి జిల్లా కేంద్రంలో వ్యాపారస్తులు చాలా అమ్మకాలు జరుపుతుంటారు. పట్టణ ప్రజలే కాక గ్రామాల ప్రజలు కూడా ఎంతో ఇష్టంగా కొనుక్కోవడం జరుగుతుంది. కొంతమంది వ్యాపారస్తులకు ఉపాధి కూడా కలుగుతుంది. ఇతర మండలాలకు వెళుతూ ఉపాధి పొందుతున్నారు.సుమారు డజన్ రూ.ముంజలు 120/- ,100/- పెట్టి ఆహార ప్రియులు కొనుగోలు చేస్తున్నారు.



# కొండెక్కిన చికెన్ ధర

చికెన్‌కు భారీగా డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేకపోవడం వల్ల ధరలు పెరిగాయని వారు పేర్కొంటున్నారు.

ఇటీవల వరకు మటన్ ధరలే ఎక్కువగా ఉండగా, ఇప్పుడు చికెన్ ధరలు కూడా మటన్‌తో పోటీ పడుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. ధరలు మరింత పెరిగే అవకాశముందని కొంతమంది వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

చికెన్ ధరలు పెరగడంతో సాధారణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, ధరలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 22 నుంచి యాసంగి రైతు భరోసా

జమ చేయనుంది. ఏప్రి ల్ నెలాఖరులోపు మూడో విడతగా మిగిలిన రూ.2,760 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా, రైతు భరోసా నిధుల విడుదలపై నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని మరోసారి రుజువైందని తుమ్మల పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

ఎలాంటి కోతలు లేకుండానే..

ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ఎలాంటి కోత లు, షరతులు లేకుండానే అమలు చేసే అవకాశాలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.50 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమికి ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించేందుకు సిద్ధమవుతోంది. ఐదెకరాలు, పదెకరాల వరకు పరిమితులు విధిస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి పరిమితులు లేకుండా, వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న మొత్తం విస్తీర్ణానికి రైతుభరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటం గమనార్హం. సీసీఎల్ ఏ జాబితా, భూభారతి రికార్డులు, వ్యవసాయశాఖ నివేదిక ప్రకారం మొత్తం సాగుభూములకు రైతు భరోసా చెల్లించే అవకాశాలున్నాయి.

రైతులకే తొలి ప్రాధాన్యం

పథకాలు, పాత బకాయిల చెల్లింపులకు నిధులు సర్దుబాటు చేయటం రాష్ట్ర ప్రభుత్వానికి అతికష్టంగా మారింది. రైతుభరోసా ప్రకటనకు ముందు నిధుల సర్దుబాటుపై తీవ్ర చర్చ జరిగింది. రైతు భరోసా, ఉద్యోగులకు బకాయిల చెల్లింపులు, కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు అంశాలపై ముఖ్యమంత్రి, మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగులకు ప్రతి నెలా రూ.850 కోట్ల చొప్పున బకాయిలు చెల్లిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు కూడా యాజమాన్యాలు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాయి. ఈ మూడు కూడా అత్యవసరమయ్యాయి. ఏది వాయిదా వేద్దాం? మొదట ఏ పథకానికి చెల్లింపులు చేద్దాం? అనే చర్చ జరిగింది. చివరకు రైతులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు. దీంతో యాసంగి రైతు భరోసా చెల్లింపులకు మార్గం సుగమం అయ్యింది.



# జనాభా గణనను సమర్ధవంతంగా నిర్వహించాలి

## – అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 15. (ప్రజాజ్యోతి)**

2026 సెన్సస్--2027 కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన (హెచ్ఎల్వో) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి/సబ్ డివిజన్ స్థాయి/ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ ఆద్వర్యం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు,సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా సబ్–డివిజనల్ అధికారులు, ఛార్జ్ అధికారులకు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్–డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు , అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా లెక్కల గణన ప్రక్రియ ను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు , మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు.జనాభా గణన ను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.






మొత్తం 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందనిమొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు.అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితి లో జనాభా గణన ను పూర్తి చేయాలని ఆయన సూచించారు. శిక్షణలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఆర్డిఓ వీణ, సిపిఓ రఘునందన్, జిల్లాలోని సంబంధిత అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎంపీ బీబీ పాటిల్

**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 15 ప్రజా జ్యోతి**

బాన్సువాడ పట్టణంలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో బీజేపీ నాయకులు, హిందూ యువకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన విషయమై పార్టీ అధిష్టానం బెయిల్ కొరకు ప్రయత్నించి, బెయిల్ పై విడుదలైన పార్టీ కార్యకర్తలను ఆదివారం మాజీ ఎంపీ బీబీ పాటిల్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మం కోసం పాటుపడే వారికి ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. కార్యకర్తలు ఎలాంటి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగుతూ సమాజానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తే ప్రజలు తప్పకుండా గుర్తుంచుకుంటారని తెలిపారు.కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజల కోసం సేవ చేయాలని, పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల బోగుడ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి



ఇంద్రసేనారెడ్డి,జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాయకులు కోనేరు శశాంక్, బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్ గజ్జల మహేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి శివప్రసాద్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుడ్ల శ్రీనివాస్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ పాశం భాస్కర్ రెడ్డి చీకట్ల రాజు కొండని గంగారం అర్సపల్లి సాయిరెడ్డి, మోహన్ రెడ్డి,, సున్నం సాయిలు పార్టీ కార్యకర్తలు, హిందూ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణలో మార్పులు

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి మార్చి 15. (ప్రజాజ్యోతి) జనాభా గణన2027 సందర్భంగా అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ విధానంలో మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. నేటి సోమవారం ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**రామారెడ్డి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. తదుపరి వారి సేవలకు గాను పారిశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, వైద్యాధికారి సురేష్, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



## లింబూర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**డోంగ్లి మండలం మార్చి 15 (ప్రజాజ్యోతి)**

గ్రామ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి కొనియాడారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను పాలకవర్గ సభ్యులతో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని ఆరోగ్య వంతంగా ఉంచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, వార్డ్ నంబర్ గౌలే శంకర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ శశిధర్,పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 15**

బీబీపేట మండలం లోని మందాపూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మాందాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. మరియు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వారికి ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హరీష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసే సేవలు మాటల్లో చెప్ప లేమని వారి సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ హరీష్ యాదవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగు భాయ్, ఉపసర్పంచ్ సంతోష్, మరియు వార్డ్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ గ్రామంలో సామాజిక తనిఖీ గ్రామ సభ

**డోంగ్లి మండలం (ప్రజాజ్యోతి) 15 మార్చి**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం సిర్పూర్ గ్రామ పంచాయతీలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీ ఆదివారం ముగిసింది. గ్రామ సభలో బీఆర్పీ సాయికుమార్ తనిఖీ నివేదికను (ఖఖీ) చదివి వినిపించారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనుల నాణ్యతను నిశితంగా పరిశీలించినట్లు బీఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజానంద్ పటేల్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా**






**కామారెడ్డి (ఆర్ సి)మార్చ్ 15 (ప్రజాజ్యోతి)**


భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామ పంచాయతీలలో కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్, జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్ ఇలా ఆదేశాలతో ప్రజా పాలన ప్రగతి పథంలో కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల సిబ్బంది, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. బిపి, షుగర్ సమస్యలతో బాధపడుతున్న వారికి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరులో శ్యామల, రామేశ్వర్ పల్లి లో మంజుల,మాధవి, బస్వాపూర్ లో రాజమణి, ఖాచాపూర్ లో స్తరూప, పెద్ద మల్లారెడ్డి లో హేమలత, ఇస్సనపల్లిలో యశోద, ప్రశాంత్ లు పాల్గొని వైద్య సేవలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామంలోని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శుల అందరికీ వైద్యాధికారి దివ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై రెండు యూనిట్ల రక్తం అందజేత

**- రక్తదానానికి ముందుకు వచ్చిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు**

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 15. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన చంద్రం (43) కు గుండె ఆపరేషన్ నిమిత్తమై నిమ్స్ వైద్యశాల పంజాగుట్ట లో రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు రక్తం కావాలని సంప్రదించడంతో ధర్మారావు పేట గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి సహకారంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు రంగారావు,సామల సుభాష్ రెడ్డి లు మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.సకాలంలో రక్తం దొరకక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం వేసవికాలం కావడంతో తల సేమియ వ్యాధి చిన్నారులు,వివిధ చికిత్స నిమిత్తమై వచ్చేవారికి రక్తం దొరకడం లేదని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదానానికి సహకరించిన సామల సంతోష్ రెడ్డి,రంగారావు,సామల సుభాష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# యూరియా కోసం ఇక్కట్లు

**-- యూరియా కొరతతో నష్టపోతున్న రైతులు**

**-- యాప్ ద్వారా తప్పని తిప్పలు**

**-- పత్తాలేని రైతు భరోసా**

**-- పక్క దారి పడుతున్న యూరియా**

**-- వ్యవసాయ అధికారులు పర్యవేక్షించి న్యాయం చేయాలి**







**కామారెడ్డి (ఆర్ సి) మార్చి 15 (భిక్కనూరు) ప్రజా జ్యోతి**

భిక్కనూరు మండలంలో అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలలో చిన్న, సన్నకారు రైతులకు సకాలంలో యూరియా లభించక పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధాన సమస్య అయిన యూరియా కొరత, సకాలంలో అందని రైతు భరోసా తో ప్రస్తుత రైతాంగం చిక్కుల్లో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా కోసం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టినప్పటికీ, నిరక్షరాస్యులైన రైతులకు అర్థం కాక, సహకార సంఘాల్లో యూరియా దొరకక యాప్ వినియోగం తెలియక నష్టపోతున్నారని, కాబట్టి వ్యవసాయ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని యూరియాను, యూరియా యాప్ ను గురించి ప్రత్యేక అవగాహన కల్పించి, రైతు ప్రభుత్వంలో రైతులకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశాడు.

## తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు చర్యలు



**మద్నూర్ మార్చి 15 (ప్రజాజ్యోతి)**

మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆదివారం పైపులైన్ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మీది గల్లీలలో ఉన్న నీటి ఎద్దడిని తొలగించేందుకు జేసీబీతో తవ్వకాలు చేపట్టి, నూతన ట్యాంకు ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కంకర్నే అశ్వనీ తెలిపారు. గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్.మాజీ ఉప సర్పంచ్. గంగాధర్. బర్సంవర్. గజానంద్.తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

**-సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహణ**






**సదాశివనగర్, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సదాశివనగర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ శిరీష-రవి అధ్యక్షతన శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేసే సేవలు మాటల్లో చెప్ప లేమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి,ఉపసర్పంచ్, మరియు వార్డు, సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి

**సదాశివనగర్, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమ నాయకుడు ఎనూకపల్లి నారాయణ కుమారుని వివాహానికి మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావు. హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి తో పాటు మాజీ ఎంపీపీ అనసూయ-రమేష్. భూంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్. ఉపసర్పంచ్ దానే రాజయ్య. వార్డు సభ్యులు కుమ్మరి కాశయ్య. మాధవపల్లి మాజీ ఉపసర్పంచ్ నారాయణ. మాణిక్యరావు. సుభాష్ గౌడ్. హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం

## – చివరి రోజు గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

**కామారెడ్డి రూరల్ మార్చి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు కార్యక్రమం చివరి రోజు సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామ ప్రజలు మరియు పాలకవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మందులు, పిల్లల కోసం పీపీ కిడ్స్, అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైనప్పుడు ఈ మందులను వినియోగించుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం 99 రోజుల పాటు నిర్వహించబడుతుందని, మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు గ్రామాలలో వివిధ



అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో జిపి సిబ్బంది కి సన్మానం

**కామారెడ్డి రూరల్ మార్చి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ జిపి వర్కర్ అభిషేక్‌ను సన్మానించి పీపీఈ కిట్‌ను అందజేశారు. గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు ఆయన సేవలను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్లు, కాలువలు మరియు పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ సనిటేషన్ పనులను చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ సంఘాల సభ్యులు కలిసి శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమం మొత్తం 99 రోజుల పాటు నిర్వహించబడుతుంది. మార్చి 6 నుండి జూన్ 12 వరకు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ పరిశుభ్రత, అభివృద్ధి పనులను చేపడతారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ



మాధవి లత, గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**కామారెడ్డి రూరల్ మార్చి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో ఈరోజు ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు నివాస సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మహేష్ గౌడ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆశీర్వదించారు. గ్రామంలో



కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లలో గృహప్రవేశం జరగడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది.

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**నాగిరెడ్డిపేట్, మార్చి15(ప్రజాజ్యోతి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ తెలిపారు. ఈ సందర్భంగా వారి రక్త నమూనాలను సేకరించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు. వైద్యాధికారి సృజన్ కుమార్ మాట్లాడుతూ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైనప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలు, సూపెర్వైసర్ లు సునంద, సుభాషిణి, అనిల్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది





**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 15 ప్రజా జ్యోతి**

బీర్కూరు మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా బీర్కూర్ మండలం కు,సంబందించిన గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, టెస్టులు, చేసి వారికి మందులు పంపిణి చేశారు శిబిరం లో రవీందర్ సి హెచ్ ఓ ప్రీతీ ఎంఎల్ హెచ్ పి. విట్టల్. ఎల్ టిగంగామని. ఎ ఎన్ ఎం లు పద్మాలత, సునీత, జాన్సీ, లక్ష్మి, జ్యోతి లు పాల్గొన్నారు 39 మంది సిబ్బంది కి పరీక్షలు చేశార సిహెచ్ఓ రవీందర్ తెలిపారు.

## కాన్షిరామ్ 92వ జయంతి వేడుకలు

**కామారెడ్డి (ఆర్ సి)మార్చ్ 15 (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి జిల్లాలోని పరిధి పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్ లో రాజ్యాధికారం తేవడం కోసం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాలను అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో నింపుతూ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చాడని గుర్తు చేసుకున్నారు. తదనంతరం కాన్షీరా మ్ బాటలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ కొనసాగిస్తూ కార్యక్రమాలను చేపడుతున్నారని కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట్ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, బట్టింకి బాలరాజు, ఆశయం దీప గౌడ్, లడ్డు కొంగల, కారబర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**రామారెడ్డి మార్చ్ 15 (ప్రజా జ్యోతి)**

రామరెడ్డి మండల పరిధిలో గల గొల్లపల్లి గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందురి రాజయ్య ప్రథమ పుత్రుని పెళ్లి కి విచ్చేసి నూతన వధువు వరులను ఆశీర్వదించినన ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జలాల సురేందర్ వారితో పాటు పార్టీ నాయకులు మార్కంటి బుచ్చన్న,గొల్లపల్లి మలి దశ ఉద్యమకారుడు పాల మల్లేశ్, సుధాకర్ పులి పటేల్,వార్డు మెంబర్ రెడ్డి మల్లేష్, నరేష్,మండల నాయకులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోటాలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రణాళిక

**కామారెడ్డి రూరల్ మార్చి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం కోటాలపల్లిగ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రణాళిక" కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగిన ఈ కార్యక్రమానికి ఈరోజు చివరి రోజు కావడంతో గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కృషి చేసిన గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందికి మెడిసిన్ కిట్లు మరియు అవసరమైన మందులు అందజేశారు. గ్రామ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన వారిని శాలువాలు కప్పి సత్కరించారు. గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం, పరిశుభ్రత కార్యక్రమాలు, అభివృద్ధి పనులు వంటి అంశాల్లో ఈ ప్రణాళిక ఎంతో ఉపయోగపడిందని గ్రామ ప్రజలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళిక ద్వారా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామ ప్రజల సహకారం వల్లే ఈ



కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గ్రామ ప్రజలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

# పొలంలో రైతు బిడ్డ లబనా సరిత కష్టం..

## లబనా సమాజానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి

**గాంధారి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

డిగ్రీ చదివినా వ్యవసాయాన్ని వదలకుండా పంట పొలంలో కష్టపడుతున్న యువతి మంజ సరిత నిజమైన రైతు బిడ్డగా నిలుస్తోంది. బామన్ బర్వా సిద్ధాపూర్ తాండకు చెందిన సరిత కు ప్రస్తుతం ముంబాజీపేట్ తాండకు చెందిన జవర్ సింగ్ కు వివాహం చేసుకొని నివసిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతోంది. డిగ్రీ విద్యను పూర్తిచేసినప్పటికీ ఉద్యోగాల కోసం కాకుండా వ్యవసాయం పట్ల ఆసక్తి చూపుతూ పొలంలోనే శ్రమిస్తోంది. పచ్చని వరి పొలంలో నిలబడి పంటను సంరక్షిస్తూ ఎండలు, వానలు లెక్కచేయకుండా కష్టపడుతోంది. రైతులు పడే శ్రమను దగ్గరగా అనుభవిస్తూ ప్రతిరోజూ పొలంలో పనుల్లో పాల్గొంటూ పంట అభివృద్ధిని పర్యవేక్షిస్తోంది. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టడం తనకు గర్వకారణమని తెలిపింది. రైతులు పడే కష్టాలు చాలా మందికి తెలియవని, వ్యవసాయం విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. రైతే దేశానికి అన్నదాత అనే మాటకు తగినట్టుగా పంటను ప్రేమగా చూసుకుంటూ ముందుకు సాగాలని యువతకు సూచించింది. ఇదే సందర్భంలో లబనా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆమె ప్రస్తావించారు. తమ లబనా సమాజానికి పోడు పట్టా భూములు ఇవ్వడంతో పాటు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తే తమ జీవన పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా తమ సమస్యలను



పట్టించుకునే నాయకులు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలు ఇస్తున్నా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. తమ లబనా సమాజం చాలా వెనుకబడి ఉందని, ఒకప్పుడు ఎస్టీ కేటగిరీలో ఉన్న తమను బీసీ-డి కేటగిరీగా మార్చడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం స్పందించి పోడు పట్టాలు మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. చదువు పూర్తిచేసి కూడా వ్యవసాయాన్ని వదలకుండా కుటుంబానికి తోడుగా నిలుస్తున్న సరితను స్థానికులు అభినందిస్తున్నారు. వ్యవసాయం పట్ల ఆమె చూపుతున్న ఆసక్తి పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.

# క్యాసంపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం

## పంచాయతీ సిబ్బందికి సన్మానం

**కామారెడ్డి రూరల్ మార్చి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం భాగంగా గ్రామంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో 99 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మార్చి 6న ప్రారంభమై కొనసాగుతోంది. గ్రామాల్లో పారిశుధ్యం, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు క్యాసంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సేవలను గుర్తించి వారికి మెడిసిన్ మందులు, పిపిఇ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. గ్రామంలో ఆరోగ్య పరిరక్షణ, పారిశుధ్యం, ప్రజలకు సేవలందించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడటమే కాకుండా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కూడా పెరుగుతోందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

అలాగే గ్రామంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎమ్ సిబ్బంది కూడా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో కీలకంగా పనిచేస్తున్నారని కొనియాడారు. గ్రామంలో చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎమ్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

గ్రామంలో ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుండటంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# నేరల్ తండాలో ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం,విరాళం అందజేత





**గాంధారి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండాలో ఆదివారం రోజు శ్రీ జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామ్ రావు మహారాజ్ ఆలయ నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధారి జడ్పీటీసీ కేతావత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. అలాగే లోక్య నాయక్ (ఇంజనీర్, నిజామాబాద్), స్థానిక ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు రూ.28,000 చందాగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధారవాత్ రవీందర్, ఉమ్లా నాయక్, బిచ్య, రాథోడ్ జైరాం, సూరత్ రామ్, సరిచంద్, రాథోడ్ సుభాష్, రాథోడ్ సంతోష్, ధారవాత్ కిషన్, ప్రకాష్, కనిరామ్, లాలు, రామ్ మోహన్, పాలత్య సురేష్, కె. బాలు, పర్సురామ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో సివిల్ సప్లై అధికారుల దాడులు.. సిలిండర్లు స్వాధీనం

**గాంధారి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలపై దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సివిల్ సప్లై అధికారి సురేష్ మాట్లాడుతూ, గృహ అవసరాలకు మాత్రమే కేటాయించిన సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# పురుగుమందుతో నిలువునా మునిగిన రైతు

-ఎకరాకు లక్షల్లో నష్టం!
- చేతికందే దశలో మాడిపోయిన వరి పంట
- జిల్లా వ్యవసాయాధికారి, కలెక్టర్ జోక్యం కోరిన బాధితులు







గాంధారి, మార్చి 15 (ప్రజాజ్యోతి) నమ్మకంతో పిచికారీ చేసిన పురుగుమందే రైతు కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టింది. నానో యూరియాతో కలిపి స్ప్రే చేసిన పురుగుమందు ప్రభావంతో చేతికందే దశలో ఉన్న వరి పంట మొత్తం నిలువునా మాడిపోవడంతో బాధిత రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటన గాంధారి మండలం గుర్జల్ తాండలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన రైతు బస్సి తాన్ సింగ్ నాయక్ మరియు రైతు దుర్గాబాయి తమకు ఉన్న 4 ఎకరాల 20 గుంటల పొలంలో వరి పంట సాగు చేశారు. పంటపై పురుగు ఆశించడంతో మార్కెట్‌లో లభించే ఒక ప్రముఖ కంపెనీ పురుగుమందుతో పాటు నానో యూరియా కలిపి పిచికారీ చేశారు. అయితే మందు ప్రభావంతో పంట కోలుకోవడం బదులు పూర్తిగా మాడిపోయింది. చేతికందే దశలో ఉన్న పంట ఒక్కసారిగా ఎండిపోవడంతో రైతు కుటుంబం తీవ్రంగా నష్టపోయింది.ఈ ఘటనపై బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్చి 12 వ తేదీ నుంచే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా, ఏఈఓ, ఏఓలు ఇప్పటివరకు క్షేత్రస్థాయికి రాలేదని వారు ఆరోపించారు. సోమవారం వస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని, ఈలోగా పంట మొత్తం నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా వ్యవసాయాధికారి (జేడీఏ), కంపెనీ ప్రతినిధులు మరియు డీలర్లు క్షేత్రస్థాయికి వచ్చి పంట నష్టాన్ని పరిశీలించాలని బాధితులు డిమాండ్ చేశారు. ఒకవేళ పంట కోలుకునే పరిస్థితి లేకపోతే 4 ఎకరాల 20 గుంటల పొలానికి ఎకరాకు తగిన రీతిలో భారీ నష్టపరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు.అదేవిధంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి ఘటనపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.ఈ సందర్భంగా రైతు బస్సి తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ,
"నోటి దాకా వచ్చిన కూడు పురుగు మందుల వల్ల నేలపాలైంది. ప్రభుత్వం వెంటనే స్పందించి మమ్మల్ని ఆదుకోవాలి" అని డిమాండ్ చేశారు.


## నాగపూర్ లో పంచాయతీ సిబ్బంది కి సన్మానం



కమ్మర్ పల్లి మార్చి 15,ప్రజా జ్యోతి
ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాగపూర్ గ్రామపంచాయతీ సిబ్బందినీ శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంపదండి అశోక్ ఉపసర్పంచ్ ఉల్లెంగల శశిధర్ మరియు వార్డ్ సభ్యులు ఇంచార్జ్ కార్యదర్శి అజయ్ మరియు ఫ్ఏ, వి ఓ ఏ ఆశ వర్కర్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 230 మందిపై కేసులు

### రూ.21.60 లక్షల జరిమానా... 14 మందికి జైలు శిక్ష



నిజామాబాద్ రూరల్: మార్చి, 15 (ప్రజా జ్యోతి):
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సమీప ప్రాంతాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ నెల 9 నుంచి 14 తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 230 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పట్టుబడిన వారందరినీ సంబంధిత కోర్టుల్లో హాజరుపరచగా కోర్టు రూ.21.60 లక్షల జరిమానా విధించింది.అలాగే నిబంధనలు ఉల్లంఘించిన 14 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించబడినట్లు నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# క్యాసం పల్లి తండాలో ప్రజా పాలన ప్రణాళిక





కామారెడ్డి రూరల్ మార్చి 15 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ అభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారికి ప్రత్యేకంగా సన్మానం చేయడం జరిగింది.అలాగే గ్రామ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ సిబ్బందికి పిపిఈ కిట్లు () అందజేయడం జరిగింది. గ్రామంలో శుభ్రత, పారిశుధ్యం, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ సూచించారు.
ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రభుత్వ చేపట్టిన ప్రజా పాలన ప్రణాళిక గ్రామాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## ప్రజా పాలనలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం

మెండోరా: మార్చి /15 (ప్రజా జ్యోతి):
మెండోరా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 15వ రోజు ఆదివారం గ్రామపంచాయతీకి చెందిన పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగారెడ్డి, శ్రీనివాస్, శంకర్, రాజు, కారోబార్ చిరంజీవి, కంప్యూటర్ ఆపరేట్ రాకేష్,తదితరులు పాల్గొన్నారు.



## ధర్పల్లి గొర్ల మందపై వీధి కుక్కల దాడి

### మూడు గొర్రెలు మృతి..



ధర్పల్లి:మార్చి/15 (ప్రజా జ్యోతి)

ధర్పల్లిలో కొత్త బస్టాండ్ ఏరియాలో గల గొర్లమంద పై తెల్లవారుజాము మూడు గంటలకు పొలెపు నడిపి సాయిలు అనే వ్యక్తి గొర్రెల మందలోకి వీధి కుక్కలు చొరబడి సుమారుగా 10 ,12 గొర్రెల పై దాడి చేశాయి అందులో మూడు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆరు గొర్రెలకు తీవ్ర గాయాలు అయినట్టు ఆర్థికంగా చాలా నష్టం జరిగినట్టు తనకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వ పెద్దలను కోరుతున్నాడు

# పారిశుద్ధ కార్మికులకు శానిటేషన్ కిట్లు ఆరోగ్య పరీక్షలు

**నిజామాబాద్ రూరల్: మార్చి 15 (ప్రజా జ్యోతి):**

సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో పారిశుద్ధ కార్మికుల కోసం ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మానస శ్రీధర్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు శానిటేషన్ కిట్లను పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడడంలో పారిశుద్ధ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా సర్పంచ్ మానస శ్రీధర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజూ శ్రమించే పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవడం చాలా అవసరమని అన్నారు. వారి భద్రతను దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ కిట్లు అందజేసి, వైద్య సిబ్బంది ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పారిశుద్ధ కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, రోగాల నివారణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. గ్రామంలో పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని



కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానస శ్రీధర్, ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘము అధ్యక్షులు గా చింత శ్రీనివాస్ ఎన్నిక



**కమ్మర్ పల్లి మార్చ్ 15,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రం లో ని పద్మశాలి కల్యాణ మండపం లో ఆదివారం రోజున సర్వసభ్య సమావేశం నిర్వహించి సంఘము అధ్యక్షుల ఎన్నిక నిర్వహించరు.. అధ్యక్షులు గా చింత శ్రీనివాస్ ను ఎకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఉప అధ్యక్షులు గా బొడ్డు గణేష్, ప్రధాన కార్యదర్శి గా చిలివేరి వినోద్ కోశాధికారి గా భోగ రామస్వామి, దైవ శెట్టి గా అర్జున్, దేవేందర్ లను ఎన్నుకున్నారు.

# నల్లపోచమ్మ ఆలయానికి మకరతోరణం వితరణ



**నాగిరెడ్డిపేట్,మార్చి15(ప్రజాజ్యోతి);**

మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయానికి నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన కిచ్చాయ్యగారి రాజిరెడ్డి మకర తొరణాన్ని వితరణ చేశారు. ఈ మకర తొరణాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులుకు అందజేశారు. అనంతరం గోపాల్ గ్రామా సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి ఈ మకరతొరణాన్ని అమ్మవారికి సమర్పించారు.

# నూతన సర్పంచ్ గా ఎన్నికైన 100 రోజుల సందర్భంగా జిపి వర్కర్స్‌కు సన్మానం





ఇందల్వాయి గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 100 రోజులు పూర్తి కావడంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉత్తమంగా పనిచేసిన జిపి వర్కర్స్‌ను "ది బెస్ట్ వర్కర్స్"గా గుర్తించి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగమని గంగారాం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో జిపి వర్కర్స్ పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేందుకు వారు కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పనులు సమర్థవంతంగా సాగేందుకు జిపి వర్కర్స్ నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాల్గొని జిపి వర్కర్స్‌కు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో సున్నం నాగేష్ మాదిరి గంగారం. వినోద్ ఎం సాయిలు బాలయ్య సాయిలు గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ టీం మెరుపుదాడి

## 8 మంది అరెస్ట్... నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 15 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ నగరంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని గౌతమ్‌నగర్ ప్రాంతంలో నడుస్తున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ వలి ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది ఆదివారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.22,690 నగదుతో పాటు 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లను తదుపరి చర్యల కోసం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో జూదం, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



తెలుగు రాష్ట్రాల్లో రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ద్రోణి ప్రభావం వల్ల నేటి నుంచి మార్చి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో వానలు పడతాయని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సిద్దిపేట, హైదరాబాద్ వంటి జిల్లాల్లో నేటి నుంచి మార్చి 17 వరకు భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉంది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కూడా వాతావరణం చల్లబడనుంది.

ఏపీలో తేలికపాటి జల్లులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. అక్కడక్కడ పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద ఉండకూడదని ప్రజలను హెచ్చరించారు. ఆకాశం మేఘావృతమై ఉండి, గాలిలో తేమ శాతం పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# మాల జంగ కుల ఆత్మగౌరవ శంఖారావం బహిరంగ సభ

**మెండోరా: మార్చి /15 (ప్రజా జ్యోతి):**

మాల జంగ కుల ఆత్మగౌరవ శంఖారావం బహిరంగ సభకు హాజరుకావడానికి మెండోరా మండల కేంద్రంలోని కోడిచెర్ల గ్రామానికి చెందిన మాల జంగ కుల సంఘ సభ్యులు ఆదివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. సంఘ సభ్యులు పెద్ద ఎత్తున సమీకరించి ఉత్సాహంగా హైదరాబాద్ ప్రయాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మాల జంగ సమాజ అభివృద్ధి, హక్కుల సాధన మరియు సామాజిక గుర్తింపు కోసం నిర్వహిస్తున్న ఆత్మగౌరవ శంఖారావం బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. కోడిచెర్ల గ్రామం నుంచి బయలుదేరిన సభ్యులు సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాల జంగ కుల సంఘ నాయకులు, యువకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

